# PITHAPUR RAJAH'S GOVERNMENT COLLEGE(A) KAKINADA

# BA SPECIAL 2ND SEMESTER

# PAPER 4

# ADHUNIKA KAVITHA PARICHAYAM

# ఆధునిక కవితాపరిచయం

1. రాయప్రోలువారు 'జన్మభూమి' గేయం ద్వారా యువతీ యువకులను ప్రబోధించిన విధానాన్ని వివరించండి.

(లేదా)

రాయప్రోలువారి 'జన్మభూమి గేయం' జాతీయోద్యమంలో అగ్రశ్రేణికి చెందింది? చర్చించండి.

జ: రాయప్రోలువారు జాతీయోద్యమంలో తెలుగులో జాతీయతకు సంబంధించి రచించిన 'జన్మ భూమి గేయం'

ఏ దేశమేగినా

ఎందుకాలిడినా

పొగడరా నీ తల్లి భూమిభారతిని"

జాతీయోధ్యమానికి గొప్పడా దోహదం చేసింది. ఈ గేయం అప్పట్లో యువకుల్లో స్పందన రేకెత్తించి గొప్ప ప్రచారం పొందింది. గురజాడవారి 'దేశభక్తి' గేయం ప్రేరణ, రవీంద్ర కవీంద్రుల ఆంగ్ల కవితా ప్రభావంతో రాయప్రోలువారు జన్మభూమి గేయాన్ని గొప్పగా రచించారు. ఆచార్య సి. నారాయణ రెడ్డి పేర్కొన్నట్లు "జాతీయోద్యమంలో గురజాడ వారి 'దేశభక్తి' గేయం తర్వాత దేశీయుల్లో జాతీయ భారత జాగృతిని కలిగించిన గేయాల్లో ఇది అగ్రపంక్తిలోనిదనవచ్చునని" సముచితంగా వ్యాఖ్యానించారు. ఈ గేయంపై ఆంగ్ల కవులైన టెన్నిసస్, వర్డ్స్ వర్త్ వంటి ఆంగ్ల కవుల

ప్రభావం బలీయంగా ఉందని ఆచార్య సి.నారాయణరెడ్డి సోదాహరణంగా నిరూపించారు. తెలుగు సాహిత్యంలో ఇంతమంది ఆంగ్ల కవుల ప్రభావంతో రాయప్రోలువారు ఈ గేయాన్ని రచించినా, తెలుగు కవులెవ్వరూ చెప్పని గొప్ప దేశభక్తి భావాలు ఇందులో ఉండటం గర్వకారణం అందుకే జాతీయోద్యమంలో అంత విస్తృతంగా ప్రచారం పొందింది.

గేయం ప్రారంభంలో రామాయణంలో వాల్మీకి మహర్షి చెప్పిన "జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి' అనే సూక్తిని ప్రబోధించాడు. ఈ గేయం ద్వారా రాయప్రోలువారు. అంతకు ముందెవ్వరూ కలిగించని చైతన్యాన్ని కలిగించారు. ఇంత స్పష్టంగా, ఇంత సజీవంగా, మాతృభాషామమకారంతో గానం చేయలేదంటే అతిశయోక్తికాదు. భారతీయుడవైన నీవు ఏ దేశానికి వెళ్లినా ఏ ప్రాంతాల్లో సంచరించినా, ఎంత గొప్ప పదవిని అలంకరించినా నీ తల్లి భరతమాతను నోరార పొగడాలని కోరారు భారత జాతి నిండు గౌరవాన్ని నిలపాలని జాతీయాభిమానంతో యువకులను ప్రబోధించారు.

భారతీయుడిగా జన్మించడం ఏ పూర్వజన్మ సుకృతంవల్లనో, ఏ తపోఫలం వల్లనో స్వర్గతుల్యమైన భారతదేశంలో జన్మించావని ప్రశంసించాడు. ఏ మంచిపూలతో భరతమాతను అర్చించినందుకో ఆమె బంగారు గర్భంలో నిన్ను మోసి కన్నదని భారతీయ ఉడిగా జన్మించడం గొప్ప అదృష్టమని 'భారతయత' ఘనతను మెచ్చుకున్నాడు. మన భారతమాత వంటి భూదేవత ప్రపంచంలో ఎక్కడాలేదు. భారతీయులవంటి ఉత్తమపౌరులెక్కడా లేరని జన్మభూమి మమకారంతో వర్ణించాడు. సృష్టి ఉన్నంత వరకు సూర్యుని వెలుతురు సోకినంత వరకు భారతమాతకు సాటియైన దేశం ప్రపంచంలో ఉండవని భరతమాతను,

భారతీయులను మహోన్నతంగా వర్ణించాడు. సృష్టి ఉన్నంత వరకు సూర్యుని వెలుతురు సోకినంత వరకు భారతమాతకు సాటియైన దేశం ప్రపంచంలో ఉండవని భరతమాతను, భారతీయులను మహోన్నతంగా వర్ణించాడు. భరతమాతలా చల్లని చూపులతో ప్రజలను రక్షించే తల్లిలేదని కీర్తించాడు. ఇంత ఉదాత్తమైన భారతమాత ప్రభవాన్ని తెలుగు బాలగీతాలతోపాడి ఆమె ఘనతను చాటి చెప్పమన్నాడు. గత భారత వీరుల శౌర్యప్రాభవాలను గానం చేసి ప్రజల్లో జాతీయాభిమాన స్ఫూర్తిని రగిలించమని ప్రబోధించాడు.

భారతమాత ఔన్నత్యానికి ఋషులు తపోదీక్షలు ధారవోశారు. రాజులు తమ శౌర్యహారాలను సమర్పించి భరతమాతను అర్చించారు. కవిశ్రేష్ఠులు తమ భావసూత్రాలతో కీర్తించారు. భక్తితత్పరులు అనురాగ క్షీరాలతో అభిషేకించి భక్తిభావంతో అర్చించారని. ప్రశంసించాడు. భారతమాత ఉదాత్త వైభవానికి భారతీయ ఋషులు, రాజులు, కవిశ్రేష్ఠులు, భక్తితత్పరులు కారకులని ప్రబోధించాడు.

రాజుల పరాక్రమ తేజాలు దిక్కులఋ పిక్కటిల్లే విధంగా ప్రకాశించాయి. మన వాగ్గేయకారుల మధుర సంగీత గానసుధలతో రాళ్లను కరిగించి మకరంధాలను ఊరించారు. రాయప్రోలువారు జాతీయాభిమాన స్ఫూర్తితో భారతదేశ సంపన్నగరిమను వర్ణించాడు. ప్రపంచం భారతదేశ సంపన్న శోభలతో విలసిల్లిందని ప్రశంసించాడు. పుణ్యభారతమాత పొలాల్లో అమూల్యమైన రత్నాలు మొలిచి ప్రపంచానికి ఆశ్చర్యాన్ని కలిగించాయి. సముద్రాల్లో పండిన విలువైన ముత్యాలు భారతీయ సంపదకు సంకేతాలుగా విలసిల్లాయని ప్రాచీన భారతీయ సంపన్నతను ప్రబోధాత్మకంగా వర్ణించి యువకుల్లో జాతీయాభిమానాన్ని ప్రేరేపించాడు.

దివ్యమైన భారత భూమి విలువైన దివ్యౌషధులను ప్రసాదించింది. మన అరణ్యాల్లో కస్తూరి ఘుమఘుమలు గుబాళించాయి. ఇంత గర్వించదగ్గ భారతదేశస్థితిని భారతీయుడిగా చాటి చెప్పేందుకు అనుమానమేల? అవమానమేల? అని ఉద్వేగంతో యువకులను ప్రబోధించాడు. జాతీయోద్యమ గేయాల్లో 'జన్మభూమి' గేయం చిరస్మరణీయమైంది. రాయప్రోలువారి ఈ గేయస్ఫూర్తితో దువ్వూరి రెడ్డి, జాషువా, తుమ్మల వంటి కవులు గొప్ప జాతీయోద్యమ కవితలు రాశారు.

.................

2. రాయప్రోలువారి 'దేశభక్తి' భక్తి కవిత్వం ప్రభావంతో ఆంధ్రోద్యమంలో వచ్చిన కవితలను వివరించండి.

జ॥ ఆచార్య రాయప్రోలు సుబ్బారావుగారి పేరు వినగానే భావకవిత్వోద్యమ మార్గదర్శకులన్న విషయం స్ఫురిస్తుంది. దేశభక్తి కవిత్వ ప్రబోధం, ఆంధ్రాభిమానం గుబాళిస్తాయి. ఆధునిక కవిత్వానికి యుగకర్తగా ఆరాధ్యులైన రాయప్రోలు బహుముఖ ప్రజ్ఞాశాలి.

బాపట్ల తాలూకా గార్లపాడు గ్రామంలో ది. 13.3.1892న జన్మించారు. మేనమామ అవ్వారు సుబ్రహ్మణ్యశాస్త్రి దగ్గర సంస్కృతాంధ్రాలు నేర్చుకొన్నారు. ఆయన ప్రేరణతో ఆశుకవితాభ్యాసం, అవధానాలు చేశారు. పల్లె ప్రాంతాల్లో కొత్తిమేర చెలమీద, కుండపొదుగులతో భారంగా నడిచే చూడి ఆవులపైన, ఊరి చెరువు నుండి బిందెలతో నీళ్లు మోసుకొచ్చే పల్లె పడతులపైన ఆశు కవితలు చెప్పేవారు. రాజమండ్రిలో విద్యాభ్యాసం చేసే రోజుల్లో ఆంధ్రకేసరి పత్రిక సంపాదకులు చిలుకూరి వీరభద్రరావుగారు, అత్తిలి సూర్యనారాయణగారు రాయప్రోలు వారి ప్రతిభకు పాదులు

వేశారు. గంటి లక్ష్మన్న పంతులుగారి పరిచయంతో గోల్డ్ స్మిత్ మొదలైన ఆంగ్ల కవుల కావ్యాలను చదివారు. ప్రత్యేకించి గోల్డ్ స్మిత్ వ్రాసిన Helmat' ని తెలుగులో 'లలిత'గా 1909లో రూపొందించారు. రాయప్రోలు కవితా జీవితానికి కొత్త మలుపు ప్రారంభమైంది. తరువాత కావ్యాలకు బీజాలనదగిన భావాలందులో ఉన్నాయి. లలితకావ్యం 1912లో పునర్ముద్రణ పొందింది. అప్పుడు మాత్రమే పాఠకుల దృష్టిని ఆకర్షించింది. ఆ సమయంనే అవధానాలపై ఆసక్తి తగ్గింది. రసభావ రహితమైన ఆశుకవితా విన్యాసంపై, అవధానాలపై 1911లో విరక్తి కలిగింది. తన కవితాపథాన్ని రమ్యాక్షర క్షోణికి రసకావ్య రచనల వైపుకి మళ్లించుకొన్నాడు. ఆయన రచనలను పల్లాదుర్గయ్యగారు మూడు విధాలుగా వర్గీకరించి పరిశీలించారు. 1. అనువాదాలు, 2. సంస్కృత కావ్యాలు, 3. లక్షణ కావ్యాలుగా పేర్కొన్నారు. ఇంకా లఘు కథాకావ్యాలు, ఖండ కావ్యాలు ప్రసిద్ధమైనవి ఉన్నాయి.

ఆంగ్లానువాదాల్లో లలిత, అనుమితి, ప్రసిద్ధాలు. ఉమర్ ఖయ్యామ్ రుబాయితీలకు 'మధుకలశం'గా అనువదించారు. సంస్కృతం నుండి భజగోవిందం, సౌందర్యలహరి గ్రంథాలను ఆంధ్రీకరించారు. వాల్మీకి రామాయణంలో సుందరకాండను గేయరూపంగా రచించారు.

ఆయన కావ్యాల్లో తృణకంకణం, కష్టకమల, స్నేహలత, స్వప్న కుమారం భావ కవితాచార్యునిగా రాయప్రోలు వారి కీర్తిని విస్తరించాయి. ఆంధ్రావళి, జడకుచ్చులు, వనమాల, మంజరి మొదలైన ఖండకావ్యాలు లబ్ద ప్రతిష్ఠునిగా తీర్చిదిద్దాయి. రమ్యాల లోకం, మాధురీ దర్శనం వంటి లక్షణ గ్రంథాలు కవిత్వాన్ని గూర్చి, రసాలంకారాలను గూర్చి పద్యాల్లో చెప్పినా పండితామోదం పొందాయి.

'రూపనవనీతం' అనే గ్రంథం స్త్రీ మనస్తత్వ ప్రతిపాదనకు సంబంధించింది. ఆయన 'తృణకంకణం' కావ్యం నవ్యకావ్యాల్లో మొదటిగా ప్రశంసించబడింది. ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనంగారు "ప్రేమతత్వాన్ని ప్రవచించడానికి పుట్టిన గీతాశాస్త్రం'గా అభివర్ణించారు.

ఈ కావ్యంలో ప్రధాన రసాన్ని 'అమలిన శృంగారం'గా పేర్కొన్నారు. ఖండవల్లి వారు 'ధర్మశృంగారం'గా వర్ణించారు. సంభోగమే ప్రధానంగా వర్ణించిన పూర్వకవుల శృంగార రస సిద్ధాంతం రాయప్రోలువారికి నచ్చలేదు. అందుకే అమలిన శృంగారాన్ని ప్రతిపాదించారు. 'కేవల సౌందర్యాపేక్షతో, సంభోగదృష్టితో కూడిన శృంగారం లేదా. ఆనందం మలినమైనది. లౌకికవాదనలకి అతీతంగా, వియోగ శృంగారమే పవిత్రంగా పొందే రసానందమే అమలిన శృంగారమన్నది రాయప్రోలు వారి సిద్ధాంతం. ఉపనిషత్తులు మొదలు లక్షణ గ్రంథాల్లోని రస సిద్ధాంతాలను మదించి తీసిన నవనీతమిది' అని సి.నా.రె. చెప్పిన అభిప్రాయం సమంజసంగా ఉంది. "ప్లేటో ప్రేమ సిద్ధాంతానికి అమలిన శృంగార సిద్దాంతంతో పోలికలున్నాయని కూడా ఆచార్య సి. నారాయణరెడ్డి తులనాత్మక పరిశీలనతో వివరించారు.

రాయప్రోలు వారిపై రవీంద్రుని ప్రభావం గాఢంగా ఉంది. శాంతినికేతనంలో ఆయన శిష్యుడిగా అమేయమైన వ్యక్తిత్వాన్ని రూపొందించుకొన్నాడు. కొమర్రాజు లక్ష్మణరావుగారి సాహచర్యంతో విజ్ఞానాన్ని పెంపొందించుకొన్నాడు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంధ్రశాఖాచార్యులుగా, కళాశాలాధ్యక్షులుగా ఎందరో శిష్యులను తీర్చిదిద్దారు. ఆంధ్రసాహిత్య అకాడమీ కార్యవర్గ సభ్యులుగా

గణనీయమైన సేవచేశారు. ఎందరో కవులను, విమర్శకులను తీర్చిదిద్దిన ధన్యజీవులు.

రావూరు వెంకట సత్యనారాయణగారు రాయప్రోలు వారిని ప్రశంసిస్తూ 'ఒకయుగానికి పాదులు తీసిన తోటమాలి, కోకిలస్వామి' అన్నారు.

ఆంధ్రోద్యమ కవిత్వానికి ఆద్యులు ఆచార్య రాయప్రోలు, ఆంధ్రజాత్యాభిమానం ఆయనలో త్రివేణీ సంగమంలా ముత్తెఱులుగా ప్రవహించింది. 'నాదు దేశము నాజాతి నాడు భాష' అని అభినివేశంతో చాటుకొన్నారు. ఒకటి జాత్యాభిమానం. రెండవది దేశాభిమానం. మూడవది భాషాభిమానం. ఈ మూడు పాయల్లో ఆంధ్రాభిమానం సర్వతోముఖస్ఫూర్తి ఉంది. ఈ మూడింటికిని గత వైభవ స్మరణం, వర్తమాన స్థితిపట్ల విచారం, భవిష్యత్ కర్తవ్య ప్రబోధం ముఖ్య లక్షణాలు.

తెలుగులో రాయప్రోలువారు భారత జాతీయతకు సంబంధించి వ్రాసిన 'జన్మభూమి' గీతం ద్వారా 'ఏ దేశమేగినా ఎందుకాలిడినా / పొగడరా నీ తల్లి భూమి భారతిని' జాతీయోద్యమానికి దోహదం చేశారు. ఈ గీతం గొప్ప ప్రచారం పొందింది. యువకుల్లో స్పందన రేకెత్తించింది. 'తెనుగుతల్లి' అనే పదం తొలిసారిగా ఆంధ్రాభిమానంతో రాయప్రోలు వారు ప్రయోగించారు. రాయప్రోలు కవిత్వంలో జాతీయ అభిమానం, ఎల్లలు లేని ఆంధ్రాభిమానం, ఆంధ్రభాషాభిమానం, ఆంధ్రప్రబోధం, సంస్కరణ దృక్పథం, దేశభక్తి తత్పరత స్మృతి, కవిత్వం పుష్కలంగా ఉన్నాయి. కవిత్వంలో వస్తునవ్యత, శైలిలో సారళ్యం, అచ్చతెనుగు పదాల ప్రయోగం విరివిగా ఉన్నాయి. గురజాడ, రవీంద్రుల స్ఫూర్తితో, ఆంగ్ల కవులైన గోల్డెస్మిత్, టెన్నిసన్ల ప్రభావంతో, కొమర్రాజు లక్ష్మణరావు, గుంటి లక్ష్మన్న పంతులు, ఆంధ్రరత్న దుగ్గిరాల

గోపాలకృష్ణయ్య మొదలైన వారి సాహచర్యంతో ఆయన కవిత్వ రచన సాగింది. ఆధునిక యుగకర్తగా కీర్తించబడిన రాయప్రోలు వ్యక్తిత్వాన్ని ప్రశంసిస్తూ ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యంగారు

"అతడు యుగకర్త ఆచార్యుడాంధ్రవాణి కబినవాదర్శమార్గ విద్యాప్రదాత కోకిలస్వామి అతని గుండె గొంతు అభినవాలోకమాతని ఆత్మగీతి" అని ప్రశంసించారు. ఆయన జూస్ 30, 1984న స్వర్గస్థుడైనాడు. ఆంధ్రులకు చిరస్మరణీయుడు ఆచార్య రాయప్రోలు

.....................

3.తిలక్ అమృతం కురిసిన రాత్రి' కవితా ఖండికలో వెల్లడించిన అభిప్రాయాన్ని వివరించండి.

(లేదా)

'అమృతం కురిసిన రాత్రి' ఖండిక తిలక్ అనుభూతివాదానికి నిదర్శనం - సమర్థించండి.

జ॥ 'తిలక్ అమృతం కురిసిన రాత్రి' అనే కవితా సంపుటిలో అనేక వచన కవితలున్నాయి. ఈ కవితల్లో ఆయన మనస్సులో లోపలి అనుభూతులకు అక్షర కల్పన చెయ్యటంలో విజయం సాధించాడు. అందుకే ఆయన్ని అనుభూతివాది అన్నారు. అమృతం కురిసిన రాత్రి కవితా సంపుటికి ముందు మాట రాస్తూ కుందుర్తి 'తిలక్ ని అనుభూతి విఆదాన్ని గూర్చి చెప్తూ 'ఈ అనుభూతి వాదము యిటీవలి కాలంలో భావకవితా యుగ సంబంధి. ఇది వ్యక్తివాదానికి మరొక పేరు. 'నా అనుభూతి నాది, దానిని నేను ఆవిష్కరిస్తాను" అనే తత్త్వం కవి పొందిన ప్రధాన

అనుభూతుల ఆకృతిలో దర్శనమిచ్చే ఏర్పాటు" అని వివరించాడు. అద్దేపల్లి రామమోహనరావు తిలక్ ప్రయత్నం "ఏ భావాన్ని చెప్పినా అందులో తన మనస్సులోని పాతాళగంగని పదాలుగా మార్చాలనీ, మనస్సు యొక్క లోతులలోని అనుభూతుల్ని కవిత్వంగా అనువదించాలి" అని చెప్పి అందుకే ఇతని రీతిని అనుభూతివాదమనవచ్చును" అని చెప్పాడు.

అనేక సందర్భాల్లో తిలక్ వెలువరించిన అభిప్రాయాలు ఆయనను అనుభూతివాదిగా నిలబెడతాయి. కవిత్వం ఏ నిర్వచనానికి లొంగదని, అందుకే అది అనుభవైక వేద్యమని తిలక్ భావం, అందుకే తిలక్.

"నువ్వు చెప్పేదేదైనా నీదై వుండాలి.

నీలోంచి రావాలి – చించుకు రావాలి" అని చెప్పాడు.

దీన్నిబట్టి అనుభూతివాదమంటే సహృదయుడైన కవి మనస్సు నుంచి ఒక వస్తువుకానీ, దృశ్యాన్ని కానీ చూసినపుడు కలిగే భావాన్ని మాటల రూపంలో వ్యక్తంచేసి తాను అనుభవించిన ఆనందాన్ని పఠిత మనసులోనూ కలిగించటం అవుతుంది. కవిలోని ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసాల్లో ఏది లోపించినా కవితాను పొందిన అనుభూతిని పాఠకుల్లో కలిగించలేడు. తిలక్ రచించిన 'అమృతం కురిసిన రాత్రి' ఖండిక ఆయన అనుభూతికి అక్షర సాక్ష్యమని చెప్పవచ్చు.తిలక్ మంచి భావుకుడు. అందుకే అతనికి కనిపించిన ప్రతి దృశ్యాన్ని, విషయాన్ని ఆత్మలో రంగరించుకొని తాను అనుభవించిన అనుభవ మాధుర్యాన్ని సుందర పదజాలంతోనూ మనోజ్ఞమైన ఆత్మ వ్యక్తీకరణతోనూ వ్యక్తంచేశాడు. ఈ అనుభవ మాధుర్యాన్ని కవితా బద్ధం చెయ్యటాన్ని గూర్చి చెబుతూ తిలక్ "కవి చేయవలసింది

ప్రకటనకాదు. అనుభవాన్ని తెలియజేయటం అవుతుంది” అన్నాడు. అదే పనిని ‘అమృతం కురిసిన రాత్రి’ అనే ఖండికలో చేశాడు.

అమృతం కురిసిన రాత్రి సమయంలో అందరూ నిద్ర పోతున్నారని చెప్పాడు. కానీ కవి మాత్రం మేలుకొనే ఉన్నాడు. ఆయనకు ఇంట్లో ఉండబుద్ధి కాలేదు. ఎక్కడికో దూరంగా వెళ్లాలనుకొన్నాడు. అందుకే కొండదాటి కోన దాటి వెన్నెల మైదానంలోనికి వెళ్లి నిలుచున్నానని చెప్పాడు. కవి తన అనుభూతిని ఇక్కడ ప్రకటిస్తున్నాడు. అందరూ నిద్రపోతున్నా కవి మాత్రం మేల్కొని ఉండటం ద్వారా కవి జాగరూకతను తెలియజేశాడు. తాను పొందిన అనుభూతిని, తాను గావించిన పనిని ప్రకటించాడు.

వెన్నెల మైదానంలో నిలబడ్డ కవికి ఆకాశం మీద అప్సరసలు ఒయ్యారంగా పరుగులెత్తుతున్న దృశ్యం స్ఫురించింది. అప్సరసల కాళ్లకు ఉన్న నక్షత్రాలు అనే అందెలు ఘల్లుమని మోగుతున్నాయి. నిజానికి నక్షత్రాలకు ధ్వనించే శక్తి లేదు. కానీ కవి ఇక్కడ నక్షత్రాలు అప్సరసల కాలి అందెలుగా భావించటం వల్ల వాటికి ధ్వనించే శక్తిని కలిగింపజేశాడు. ‘తారామంజీరాలు’ అనే మంచి పద బంధాన్ని కల్పించాడు. అప్సరసల జుట్టుముడులలో ఉన్న పారిజాతాలు గుత్తులు గుత్తులుగా వేలాడుతున్నాయని చెప్పాడు. దేవకాంతలు కాబట్టి, పారిజాతాల్ని ధరించటం సముచితమని భావించవచ్చు. వారి వక్షోజాలు పెద్దవిగా ఉండటంవల్ల పిరుదుల బరువులవల్ల వారు యౌనవ ధనుస్సుల్లా వంగిపోతున్నారని విశిష్టమైన భావన చేశాడు.

అప్సరసలు కవిని చూసి కిలకిలా నవ్వారు. అంతేకాదు కవిని గూర్చి మాట్లాడుతూ అతడు అందమైనవాడని, ఆనందం రూపుదాల్చిన వాడని పలికారు. ఇంకా కవిని

గూర్చి అప్సరసలు మాట్లాడిన మాటలు గమనించదగినవి. కవి కలలు పట్టుకుచ్చులూగుతున్న కిరీటం ధరించాడని, కళ్ల చివర కాంతి సంగీత గీతాన్ని రచిస్తున్నాడని, ఎర్రని పెదవుల మీద తెల్లని నవ్వుల వీణల్ని మీటుతున్నాడని ఎవరికీ దొరకని రహస్యాల్ని వశపరచుకొన్నాడని పలికారు. అంతేకాదు అతడు జీవితాన్ని ప్రేమించినవాడని, జీవితమంటే ఏమిటో తెలిసినవాడని కూడా అన్నారు. అతడు కొత్తకొత్త ఊహలు అనే రంగుల సముద్రాల మీద ఉదయించిన సూర్యుడని, అతడే తమకు ప్రియుడని, అతడు నరుడైనా తమకు వరుడని పలికినట్లు తిలక్ రచించాడు.తిలక్ రాత్రిపూట అమృతం కురిసిందనే అనుభూతికి తానులోనై వెన్నెల మైదానంలోనికి వెళ్లటమే. కాదు పాఠకుల్ని కూడా తీసుకు వెళ్లాడు. అప్సరసల్ని అతడు. దర్శించిన అనుభూతిని వ్యక్తం చేస్తూ పాఠకుల చేత దర్శింపజేశాడు. అప్సరసలి కాలి అందెల ధ్వనుల్ని వినిపింపజేశాడు. వారి జుట్టు ముడులలో ఉన్న పారిజాతాల్ని చూసిన అనుభూతిని కలిగింపజేశాడు. అప్సరసలు యౌవన ధనుస్సుల్లా వంగి ఉన్న భావచిత్రాన్ని సాక్షాత్కరింపజేశాడు.

అప్సరసల మాటల్నిబట్టి కవి తీరును దర్శించగలిగే అనుభూతిని ప్రకటించాడు.. కలల పట్టుకుచ్చులూగుతున్న కిరీటాన్ని దర్శించిన, కాంతి సంగీతాన్ని విన్న అనుభూతిని కలిగించాడు. నవ్వుల వీణల్ని మీటుతున్న కవి పాఠకులకు కనిపిస్తున్న తీరు మనోహరంగా ఉంది. ఊహల రంగుల సముద్రాల మీద ఉదయించిన సూర్యుడుగా కవిని చెప్పటం ద్వారా కవిలోని చైతన్యాన్ని స్ఫురింపజేశాడు.

జలజలమని కురిసిన అమృత వర్షాన్ని దోసిళ్లతో తాగి దుఃఖాన్ని చావుని వెళ్లిపొమ్మనానని కవి ప్రకటించటం ద్వారా కవి అమృతమూర్తిగా గోచరిస్తున్నాడు. కవి కోరిక అనే మధుర కాశ్మీర వస్త్రాన్ని కప్పుకొని జీవితాన్ని నవ్వుల మందారమాలగా ధరించాడు. అంతేకాదు జైత్రయాత్రాపథంలో తొలి అడుగు పెట్టినట్లుకూడా చెప్పాడు. అమృతం కురిసిన రాత్రి ప్రజలందరూ అలసిపోయి గాఢనిద్రలో అస్వతంత్రని, అలవాటునీ కౌగిలించుకొన్నారని తెల్పాడు. ధైర్యంలేక పోవటంతో తమలో తాము ముడుచుకుపోయి, అనంత చైతన్యపర్వ ఆహ్వానాన్ని వినిపించుకోలేక పోయారని, తనను గురించి ఎవరికీ తెలియదని, తాను అమరుడనని కవి ప్రకటించటం ద్వారా తన అమరత్వాన్ని స్పష్టం. చేశాడు.

తిలక్ తన మనసు పొరలలో లోపల దాగి ఉన్న ఆలోచనల్ని తాను పొందిన అనుభూతిని ‘అమృతం కురిసిన రాత్రి’ కవితా సంపుటిలో అద్భుతంగా చిత్రించాడు.

..................

3.తిలక్ అప్సరసల్ని దర్శించి, వర్ణించిన తీరును తెల్పండి.

జ|| కవిత్వం అనే పదం ఎన్నో అనుభూతుల్ని పఠితలో రేకెత్తిస్తుంది. కవిత్వంలో ఉండే వైవిధ్యాన్ని, మాధుర్యాన్ని ఊహించగల పాఠకుడు కవిలో ఉన్నట్టి అనుభూతి స్థాయికి చేరుకొని ఆనందించగలుగుతాడు. ఈ అనుభూతివాదం ఫలవంతం కావాలంటే అటు కవి, ఇటు పఠిత సమానమైన, సుకుమారమైన మనస్సులు కలవారై ఉండాలి. తిలక్ అమృతం కురిసిన రాత్రి’ కవితను అర్థం చేసుకోవాలంటే పాఠకుడు కూడా సున్నిత మనస్కుడు కావాలి.

ఒకరోజు రాత్రి అమృతం కురిసింది, అందరూ నిద్రపోతున్నారు. కవి ఒక్కడే మేలుకొని ఉన్నాడు. అయితే ఆయనకు ఇంట్లో ఉండటం ఇష్టం లేక ఒంటరిగా బయటకు వచ్చి కొండ, కోనా దాటి వెన్నెల మైదానంలోనికి వెళ్లి నిలబడ్డాడు. అక్కడ ఆయనకు అప్సరసలు కనిపించారు. కవికి కనిపించిన అప్సరసల తీరు తెన్నుల్ని కవి పాఠకులకు మనోహరంగా పరిచయం చేశాడు.

ఆకాశం మీద అప్సరసలు ఒయ్యారంగా పరుగెడుతున్నారని చెప్పాడు. అప్సరసలు సౌందర్యాంగనలు. అందులోను వారికి ఒయ్యారం తోడయింది. వారు పరుగెత్తే తీరు ఒయ్యారంగా ఉందని చెప్పటం ద్వారా అప్సరసల మృధుత్వాన్ని ప్రకటించాడు. ఆకాశంలో ఒయ్యారంగా పరుగులు తీస్తున్న అప్సరసల కాళ్లకు నక్షత్రాలనే అందెలున్నాయి. మోగటం అందెల సహజ లక్షణం. అవి ఘల్లుఘల్లుమని మోగుతున్నట్లు ధ్వన్యనుకరణ శబ్దాన్ని ప్రయోగించాడు. అప్సరసల పాదాల్ని వరించిన కవి వారి ధమ్మిల్లాల తీరును చెప్పాడు. అంటే అప్సరసల్ని ఆపాద మస్తకం వర్ణించాడని చెప్పవచ్చు. అప్సరసల తలల్లో పారిజాత పుష్పాలు గుత్తులు గుత్తులుగా వేలాడుతున్నాయని చెప్పాడు. అప్సరసలు దేవకాంతలు కాబట్టి దేవతావృక్షమైన పారిజాత పుష్పాల్ని ధరించటం సముచితం. అప్సరసలు భారమైన వక్షోజాలతో ఉన్నారు. వారి పిరుదులు భారంగా ఉండటంవల్ల అప్సరసలు యౌవన ధనుస్సుల్లా వంగి పోతున్నారని చక్కని భావచిత్రాన్ని తిలక్ ప్రకటించాడు.

.......................

4. అప్సరసలు కవిని దర్శించి పలికిన తీరును వివరించండి.

జ: వెన్నెల మైదానంలో నిలబడిన కవి అప్సరసల్ని ఆకాశంలో గమనించాడు. వాళ్లను దర్శించిన కవి మనసులో వారిని గూర్చి అనేక భావాలు కలిగాయి. అప్సరసలు కవిని గమనించారు. గమనించి ఊరుకోలేదు. కిలకిలా నవ్వారు. నవ్వటంతో ఆగలేదు. కవిని గూర్చి అనేక రకాలుగా తమ భావాల్ని ప్రకటించారు.

“అందమైనవాడు ఆనందం మనషైనవాడు” అన్నారు. కవి అప్సరసలకు కనిపించిన తీరు ఈ పంక్తుల్లో స్పష్టమవుతుంది. కవి అందంగా ఉన్నాడు. అందంగా ఉన్న వారంతా ఆనందంగా ఉంటారని చెప్పలేము. అందానికి ఆనందం తోడైతే అది మరింత మనోహరంగా ఉంటుంది. అందుకే అప్సరసలు ఆసక్తితో కవిని తిలకించారు.అప్సరసలకు కవి “కలల పట్టుకుచ్చు లూగుతున్న కిరీటం ధరించి” కనిపించాడు.

అంతేకాదు ఆయన కళ్ల చివర కాంతి సంగీత గీతాన్ని రచిస్తున్నాడు. కవి కాబట్టి అతడు తన కళ్లలో కాంతి సంగీత గీతాన్ని రచించటం సముచితమే. కవి పెదవులు ఎర్రగా ఉన్నాయి. ఎర్రని పెదవుల మీద తెల్లని నవ్వుల్ని ప్రసరింప చేస్తున్నాడని సాధారణ కవి చెబుతాడు. కానీ విశిష్ట కవి అయిన తిలక్ ‘తెల్లని నవ్వుల వీణల్ని మీటుతున్నాడని’ -చెప్పటం ఎంతో సముచితంగా ఉంది. నవ్వులకు వీణలకు అభేదం చెప్పటం మరింత మనోహరం. కవిని చూసిన అప్సరసలకు అతడు ఎవరికీ దొరకని రహస్యాల్ని వవ పరచుకొన్నట్లు అనిపించింది. అతడు సౌందర్య దృష్టికలవాడని చెప్పటానికి జీవితాన్ని ప్రేమించిన వాడని, జీవించటం తెలిసిన వాడని అప్సరసలు పలికారు. కవిని చూసిన అప్సరసలు అతడు కొత్తకొత్త ఊహలు

అనే రంగుల సముద్రాల మీద ఉదయించిన సూర్యుడని చెప్పటం ద్వారా కవిలోని సామాజిక చైతన్యాన్ని స్పష్టం చేశారు. ఇన్ని లక్షణాలు గల కవి నరుడైనా తమకు ఇష్టమైనవాడని, తమకి వరుడని చెప్పటం మరింత మనోహరమని భావించవచ్చు.

....................

5.అమృతాన్ని తాగిన కవి పలికిన తీరును తెల్పండి.

2011 తిలక్ కవిత్వానికి అమృతత్వాన్ని ప్రసాదించిన కవితా ఖండిక 'అమృతం' కురిసిన రాత్రి' కవి అప్సరసల్ని దర్శించటం, అప్సరసలు కవిని చూడటం అనే అంశాల్ని వర్ణించిన కవి ఆ తర్వాత దుఃఖాన్ని చావుని జయించే 'అమృతంపు సోన' కురిసిన తీరును వివరించాడు. అమృత వర్షం జలజలమని కురిసిందని ధ్వన్యనుకరణ శబ్దాల ద్వారా చెప్పాడు. అమృతం జాలుగా ప్రవహించింది. కవి తనకు లబించిన మంచి అవకాశాన్ని విడిచి పెట్టదలచుకోలేదు. అందుకే అమృతాన్ని దోసిళ్లతో తాగి వచ్చానని చెప్పాడు.

ఆనందంతో అమృతాన్ని తాగిన కవి దుఃఖాన్ని, చావును తన దగ్గరకు రావద్దని చెప్పాడు. కవి తన శరీరం మీద కాంక్ష అనే మధుర కాశ్మీరాంబరాన్ని కప్పుకున్నాడు. అంటే అమృతపానం వల్ల కవికి ఒక ప్రత్యేక గౌరవం లభించిందని చెప్పవచ్చు. అమృతాన్ని స్వీకరించటం వల్ల కవికి మరణభయంగాని, దుఃఖ భయంగాని లేదు. అందుకే జీవితాన్ని నవ్వుల మందార మాలగా భరించాడు. అంటే అతని జీవితమంతా సుఖమయమైందని భావించాలి. కవి అమృతాన్ని స్వీకరించాడు కాబట్టి ఆయనకు తిరుగులేదు. అందుకే జైత్రయాత్రా పథంలో తొలి ఎగు పెట్టానని ఎంతో ఆత్మ సంతృప్తిని ప్రకటించాడు.

అమృతం కురిసిన రాత్రి అందరూ నిద్రపోతున్నారని గాఢనిద్రలో మునిగి పోయారని చెప్పాడు. ప్రజలందరూ అలవాటు ప్రకారంగా అస్వతంత్రతని కౌగిలించుకొన్నారని చెప్పాడు. దీన్నిబట్టి కవి మాత్రం స్వతంత్ర భావనతో ఉండాడని గ్రహించవచ్చు. నిద్రపోతున్న ప్రజల్లో ధైర్యం లేదు. అందుకే వారు తమలో తాము ముడుచుకుపోయి పడుకున్నారని చెప్పాడు. గాఢనిద్రలో ఉన్న ప్రజలు అనంత చైతన్య ఉత్సవ ఆహ్వానాన్ని వినిపించుకోలేక పోయారని వారి దురదృష్టానికి సానుభూతిని ప్రకటించాడు. వారు నిద్ర లేవకపోవటంవల్ల కవి అమరుడనే సంగతిని ఇప్పటికీ గుర్తించలేకపోయారని చెప్పాడు. అమృతాన్ని తాగినా తాగకపోయినా కవి అమరుడేనని చెప్పవచ్చు. కవి భౌతికంగా ఈ లోకాన్ని వీడినా తన రచనల ద్వారా అమరుడవుతాడన్నది వాస్తవం.

.......................

6.నేరుదో? భాస్కరుదో! కవితా ఖండిక సారాంశాన్ని వ్రాయండి.

(లేదా)

విప్లవ కవిత్వంలో శివసాగర్ సరుదో! భాస్కకుడో! కవితా ఖండిక స్థానాన్ని వివరించండి.

జ. ఆ సాయుధ విప్లవ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన చాగంటి భాస్కరరావు ఉదయిస్తున్న నూతన మానవుని సంకేతంగా భావించి శివసాగర్ ఈ ఖండిక రాశాడు. ప్రజలు భాస్కరుని బాటనే పయనిస్తారని భావించాడు. అందుకే భాస్కరుడు ఆ చంద్ర తారార్థము అజరామరుడంటారు.

సర్రేంగచెట్టు కింద భాస్కరుడు కన్నెర్ర చేసి కదనరంగాన దూకి సాయుధ పోరాటానికి పూనుకున్నాడు. బంధాలు అనుబంధాలు ఛేదించి తుపాకీ చేతబట్టి యుద్ధానికి సంసిద్ధమైన నరుడు భాస్కరుడు. గొట్టంకి సెట్టుకింద గొడ్డళ్ళు నూరి పదునుపెట్టి గుడ్డెలు గునుకొట్టి సాయుధ పోరాటానికి సంసిద్ధుడయ్యాడు. విప్పవూ చెట్టుకింద విల్లుసారించి విజయానికి బాట వేశాడు. భాస్కరుని శౌర్యం ధాటికి తట్టుకోలేక అతడి కళ్ళల్లో జిల్లేళ్ళు పోసి కంటిచూపు లేకుండా చేశారు. అతడి శిరస్సుని అమానుషంగా శింగేరి గట్టుకింద ఛేదించారు. చిందిన నెత్తురంతా సీసాలకెత్తి సంతోషంతో చిందులేశారు. సీసాల్లో ఏమిటని ప్రశ్నించిన వారికి 'సారా' అని చెప్పారు. కారిన నెత్తురంతా కడవల్లోకి ఎత్తారు. కడవల్లో ఏమిటని ప్రశ్నించిన వారికి 'కల్లు' అని చెప్పారు. పారిన నెత్తురంతా సీసాలకెత్తారు. సీసాల్లో ఏమిటని ప్రశ్నించిన వారికి 'పాలు' అని 'కల్లలాడారు. పేరిన నెత్తురంతా పాత్రలకెత్తారు. 'పేరిళ్లు' ఏమిటన్న వారికి 'పెరుగు' అని చెప్పారు.

నిన్ను చంపి మమ్ము చంపేందుకు మాటేసి కాటేయగా కుట్రలు పన్నుతున్నారన్నాడు. నీవు చూపిన బాట మాకు దొడ్డబాట. నీ బాటనే మేము తుపాకీ పట్టి సాయుధ పోరాటానికి సిద్ధమవుతాం. బర్రెంక సెట్టుకింద బందూకు చేతపట్టి బంధాలు తెంచుకొని పోరాటానికి సిద్ధమయ్యాం. స్పందన శివసాగర్ రాసిన నరుడో! భాస్కరుడా! గీతానికి తెలంగాణాలో పీర్లపండుగనాడు యువకులు 'దూల' ఆడుతూ పాడే సుదీర్ఘ జానపదగీతం 'దూల' అనేది సామూహిక నృత్య విశేషం.

రచయిత గీతరచన నేపథ్యాన్ని వివరిస్తూ (1970 సెప్టెంబరు 8, 9 తేదీల్లో) విప్లవ కవిత్వం ఎలా ఉండాలి? అనే ప్రశ్నకు సమాధానంగా ఈ కవితను తెలంగాణ మెదక్

జిల్లాలో దాస్య జీవితం గడుపుతూ ఉండగా ఒకరోజు గ్రామ ప్రజలు 'నరుడో! నారపరెడ్డి' అనే పాటపాడుతూ 'దూల' ఆడటం చూసిన రచయిత ఆ జానపద గీతంలోని రూపాన్ని ఆధారంగా చేసుకొని ఈ గీతం రాశాడు. ఈ గీతంలోని భాస్కరుడు డాక్టర్ చాగంటి భాస్కరరావు. గుంటూరు జిల్లా నుండి శ్రీకాకుళ ఉద్యమంలో రచయిత పాల్గొనేందుకు వెళ్లి అమరుడయ్యాడు.

శ్రీశ్రీ దీన్ని 'టైంలెస్'- సాంగ్గా పేర్కొన్నాడు. రావిశాస్త్రి 'Alcholichymw' అన్నారు. వి.ర.సం. వారికి ఈ గీతం దిశానిర్దేశం చేసింది.

....................

7.ఎండ్లూరి సుధాకర్రి 'గోసంగి'లో దళితవాదాన్ని వివరించండి.

|| తెలుగు పంచమహా కావ్యాలలో ఆముక్తమాల్యద ఒకటిగా ప్రసిద్ధి పొందింది.

శ్రీకృష్ణదేవరాయల పాండితీ పటిమకు, లోక పరిశీలనా శక్తికి, రచనా వైదుష్యానికి, వర్ణనా పటిమకు, విశిష్టాద్వైత తత్వ నిరూపణకు ఈ ప్రబంధం పెట్టింది పేరు.ఆముక్తమాల్యద ఆరవ ఆశ్వాసములోని 'మాలదాసరి కథ'గా ప్రసిద్ధమైన కథలో బ్రహ్మరాక్షసుడు – దాసరుల సంవాదము ఉంది. ఈ కథలోని దాసరి మాలదాసరి కాదని, అతడు మాదిగ కులానికి ఉపకులమైన గోసంగి కులస్థుడు అని ప్రముఖ కవి రచయిత శ్రీ ఎండ్లూరి సుధాకర్ గారు అభిప్రాయపడ్డారు. అందుకే దళిత చేతన గల కవి, రచయిత 'గోసంగి' పేరిట ఒక దీర్ఘకవితను వ్రాశారు. గోసంగులు ప్రత్యేక అస్థిత్వం ఉన్న పౌరాణిక దళితులు, 'గోసంగి' కవితకు ఆధారభూతమైన ఆముక్తమాల్యద ప్రబంధాన్ని దళిత దృక్పథం నుంచి అర్థం చేసుకోవాల్సిన

అవసరాన్ని సుధాకర్గారు నొక్కి వక్కాణించారు. 'గోసంగి' (శ్రీకృష్ణదేవరాయల కాలంనాటి దళితదాసరి గోస) ను అర్థం చేసుకోవాలంటే ఆముక్తమాల్యదలోని ఆ విష్ణుభక్తుడి (గోసంగి) కథను తప్పనిసరిగా తెలుసుకోవాలి. ఆముక్తమాల్యదలోని యమునాచార్యుల కథ, ఖాండిక్య కేశిధ్వజసంవాదం, మన్నవారు విష్ణుచిత్తుని అనుగ్రహించుట, మత్స్యధ్వజుడు మధురాపురవర్ణన, ఋతువర్ణనలు, శాస్త్రచర్చలు, రాజనీతి, స్వమత స్థాపన, పరమత ఖండన మొదలైనవి ఒకదానితో ఒకటి పోటీ పడినిలిచేవి. అంతేగాక గోదాదేవి శ్రీరంగంలోని రంగనాధుని సేవించటం, గోదా శ్రీరంగనాధుల వివాహ వైభవం తదితరాలతో మహత్పూర్ణమైన ఈ ప్రబంధంలోకి దళిత దృక్పథంతో ఆగంతకుడిగా చొచ్చుకొచ్చాడు కవి. కథలోని దాసరి (గోసంగి) లా కాకుండా తనదంటూ ఒక ముద్రతో ప్రవేశించాడు. ఈ ఆగమనానికి ఒక సందర్భం ఉంది. కృష్ణదేవరాయల పట్టాభిషేక మహోత్సవ పంచశతాబ్ది వేడుకలు అటు కర్ణాటక, ఇటు ఆంధ్ర రాష్ట్రాలలో ఘనంగా జరిగిన నేపధ్యంలో ఒకానొక ఉత్సవ ద్వారాన గేట్పాస్ లేకుండా అంటుగోడలున్నాయంటూ దండోరా వేస్తున్నాడు. ఆ సాహితీ సమరాంగణ సార్వభౌముడినే నేరుగా ఇలా అడుగుతున్నాడు.

"నన్ను గుర్తుపట్టలేదా కృష్ణరాయా! నేనయ్యా దాసరిమాలను మంగళకైశికీ రాగవేదిక మీద నర్తించిన సింహక్ష్వేళను నేను ప్రభూ! చర్మకారుణ్ణి భూదిగంతరాల ప్రతిధ్వనించిన జంబూద్వీప ఆదిస్వరాన్ని శ్రీరంగధాముని ముందు సంగీతస్వర సముద్రఘోషని మంగళకైశికీ రాగగోసంగిని"మాధానం ఆచండి.

అంటూ తనను తాను పరిచయం చేసుకున్నాడు. 'గోసంగి' కవితలో కవిశ్రీకృష్ణదేవరాయలను సంబోధించడం, అతనికి తనగోడు వినిపించడం చూస్తే కవి

రాయలు పాత్రను కాదంటున్న సూచనలు లేనప్పటికీ ప్రబంధయుగ సాహిత్యం మీద కవికి తీవ్ర ఆక్షేపణలున్నాయని గోసంగిని చదివితే అర్థమవుతుంది.

“కృష్ణరాయా ! కీర్తికాయా!

నీ భువన విజయంలో నా కవనం కనబడుతుందా ?

నీ ప్రబంధాలలో నా జాతి అందం ప్రతిబింబిస్తుందా ?

అష్టాదశవర్ణనల్లో అస్పృశ్యవర్ణం నిషిద్ధం

కవిలోక కావ్యాల్లో వాడనాయకుడు నిషిద్ధం

నీ భువన విజయంలో మేంకాలు మోపి వుంటే

అష్టదిగ్గజాలేం కర్మ వేలదిగ్గజాలు గండపెండేరాలతో ఘల్లుమనేవి

నీ సైన్యంలో మేముంటే

నీ కీర్తిపతాక హిమాలయాన్ని ముద్దాడేది

ఈ అంటరానితనం మమ్మల్ని

ఒంటరిని చేసింది” అని కవి వాపోయాడు. తానులేని స్థలాలను, తనకు స్థానంలేని ఆస్థానాలను వెతికి చూపాడు. తనను తాను ‘వేదం గుర్తించని మహాత్ముణ్ణి’ అనీ పదహారో శతాబ్దపు పీడకలని’ అని అన్నాడు.

‘పదహారో శతాబ్దం నా జాతికి పెద్ద విషాదం పదహారో శతాబ్దం నా జన్మకు ప్రారబ్దం” – అంటూ పదేపదే ఆ శతాబ్దమంతటా కలియతిరిగాడు. కలత చెందుతూ

సంచరించాడు. వర్తమాన చరిత్రను గతానికి తగిలించి ఆ గతాన్ని ఒక ఆగతం కోసం ముందుకు తెచ్చాడు.

ఆముక్తమాల్యదలోని మాలదాసరి కథ చదివితే మొదట ఏ దళితునికైనా కోపం వస్తుంది. ఆ దాసరిది బహిష్కృత భక్తి అనాలా లేక వెలవాడ వాసిని బ్రహ్మరాక్షసుడికి ముక్తిని ప్రసాదించిన దివ్యశక్తి అనాలా కాక మంగళకైశికీ రాగ మహిమ అనాలా అనే సంశయం కలుగుతుంది. కాని కవి అలాంటి సంశయగ్రస్తతలోకి జారకుండా గోసంగి కథను హృదయ దగ్ధంగా ఇంకించుకొని ఇలా అంటున్నాడు.

“ఒక విషాద శతాబ్దంలో జీవించినవాణ్ణి ఒక అంధకార యుగంలో అస్పృశ్యతను అనుభవించినవాణ్ణి పేర్కొనడానికి వీలులేనికులంలో పుట్టినవాణ్ణి ముట్టుకోవడానికి ఇష్టపడని మురికి జలాన్ని ఐదువందల సంవత్సరాలుగా హైందవలోక అవమానితుణ్ణి అనుమానితుణ్ణి అభిమానవంతుణ్ణి” – అని కవి చేసిన స్వాభిమాన ప్రకటనతో ఏకీభవించాల్సిందే.

మనిషిని కులంగా తప్ప మనిషిని మనిషిగా చూడని వ్యవస్థని కవి తిరస్కరించాడు. ఇది తనకు తగని వ్యవస్థ అని, తనను బ్రతకనీయని వ్యవస్థ అని భావించాడు. గోసంగి కవితలో –

“నేను మాణిక్యాన్నే కానీ మసిగుడ్డలో దాచబడ్డాను నేను సాటి మనిషినే కానీ అంటరానిగడ్డలో పుట్టాను వివర్ణయుగంలో విధివంచితుణ్ణి

వేదం గుర్తించని మహాత్ముణ్ణి” అని కవి దళిత ఆత్మగౌరవ ప్రకటన చేశాడు.

'గోసంగి' కవితతో దళిత కవిత్వం మరో దశలోకి ప్రవేశిస్తుందనడంలో ఎలాంటి సందేహాలు లేవు. ఈ కవితలో వ్యక్తమైన ఆవేదన, ఆక్రోశం ఆముక్తమాల్యదలోని మాలదాసరి (గోసంగి) పాత్రతో కవి సహానుభూతి పొంది వ్యక్తం చేసినది. కవి ఆ పాత్రలో తాదాత్మ్యం పొందడమే కాకుండా ఆ పాత్రను తనయందు ఆరోపించుకుని స్వరధారణ చేసినట్లు తెలుస్తుంది. ఈ కవిత కేవలం ఒక కథమీదే ఆధారపడినట్లు అనిపించినా, అది బహుపార్శ్వాలకు విస్తరించింది. ఆ కథతో పాటు మనచుట్టూ దట్టంగా అల్లుకుపోయిన భావజాలం గురించి బిగ్గరగానే మాట్లాడింది. ఇటు గోసంగి గానీ, అటుదాసరి గానీ అకస్మాత్తుగా ఆగిపోయేవి. కావు. ముగింపు ఉన్నవీ కావు. ఇవి రెండు ముగింపు తెలియని వాచకాలు.

...................

8. గోసంగి గేయంలోని కవి ఆకాంక్షను తెల్పండి.

జ॥ 'గోసంగి' ఆచార్య ఎండ్లూరి రచించిన దళిత దీర్ఘకవిత, శ్రీకృష్ణదేవరాయల పంచశతాబ్ది ఉత్సవాల సందర్భంగా రచింపబడినది. సుధాకర్ ప్రస్తావించిన గోసంగి శ్రీకృష్ణదేవరాయల సృష్టి, ఆముక్తమాల్యద షష్టాశ్వాసంలో ప్రవేశించే పాత్ర. విష్ణువుపై తనకు గల అచంచల భక్తి విశ్వాసాల శక్తి వల్ల పంచమ కులానిదైనా, ఒక బ్రాహ్మణ రాక్షసునికి శాపవిమోచనం కలిగించగల స్థాయిని పొందుతుంది. సరిగ్గా ఈ షష్ఠాశ్వాసాన్ని ఆధారంగా చేసుకుని చరిత్రను తవ్వడం మొదలుపెట్టాడు సుధాకర్, ప్రబంధ యుగ సాహిత్యానికి సంబంధించినంత వరకు పాతాళ ప్రశ్నలు వేస్తున్నారు. కొత్త నూతులు తవ్వలేదు. కానీ 16వ శతాబ్దపు సాహిత్య బావులు పూడిక తీయడానికి సంకల్పించుకున్నారు. ఈ పూడికతీతలో కులభేతాళాలు కొన్ని

పట్టవచ్చు. గోసంగి కవితకు ఆధారభూతమనదగిన ఆముక్తమాల్యదను, మరి ఇతర ప్రబంధ సాహిత్యాన్ని దళిత దృక్పథం నుంచి వ్యాఖ్యానించుకొని సరిచేసుకోవాలని కవి సుధాకర్ ఆశిస్తున్నాడు.

రాయల యుగము రతనాల యుగమే కాదు ఆకలికి అలమటించిన వారు, తిరిగి తిరిగి అలసిపోయిన దాసరివారు ఉన్నారు. చముర్రైనతోలు కుబుసంబు ధరించిన అతి బీదవారైన దళితగోసంగి వారు ఉన్నారు. అయినా రాయల యుగాన్ని గురించి చరిత్రలో అగస్టస్ యుగంతో పోల్చదగింది. రాయలు గొప్ప పరిపాలనా దక్షుడు, రాజనీతిజ్ఞుడు అని కీర్తిస్తుంది. కాని సుధాకర్ కృష్ణరాయల యుగము అనగానే చరిత్రకారులు చెప్పిన విశేషాలే కాకుండా, సంఘం అనాడున్న కొన్ని వాస్తవ విషయాలను కూడా తన దీర్ఘకవితలో ప్రస్తావించాడు. అది స్వర్ణయుగం కాదు. 16వ శతాబ్దం పదహారణాల స్వర్ణయుగం అంటాడు. వివర్ణయుగంలో విధివంచితుడిని అని ప్రకటిస్తున్నాడు.

కీర్తి గడించిన రాయల యుగంలోని దళితుల దుస్థితిని అందరి దృష్టికి తెస్తున్నాడు. ఆ యుగపు చివరి వాడయిన వేమనలోని మూఢాచార ఖండనను ప్రశంసించాడు. అన్నమయ్యలో కనిపించే పంచముడు, బ్రాహ్మణుడు ఒకటేననే తత్వం శ్రీకృష్ణదేవరాయలులో కనిపించక పోవడం ఈకవికి నచ్చలేదు. అందుకే అన్నమయ్య నాకు ప్రాతఃస్మరణీయుడు. నా అంటరానితనంలోని అంటువ్యాధిని గుర్తించాడు అని అన్నమయ్యను కీర్తించాడు.

ఈ మొత్తం గోసంగి దీర్ఘకవితలో సుధాకర్ దళితునికి ఆత్మకు ఇంపైన భోజనం, నివాసయోగ్యమైన ఇల్లు, ఏ చెరువు, బావినీరైనా వాడుకోగల స్వేచ్ఛ, వీటన్నింటిని

మించి, సామాజిక గౌరవం, భౌతికదాడులులేని సమాజం, గాయాలులేని చరిత్ర, నిషిద్ధాక్షరాలు లేని వర్ణకోసం, నలువైపుల స్పృశ్యగీతికలు ఉండాలని కవి తన ఆకాంక్షను వ్యక్తం

జ॥ 'గోసంగి' ఆచార్య ఎండ్లూరి రచించిన దళిత దీర్ఘకవిత, శ్రీకృష్ణదేవరాయల పంచశతాబ్ది ఉత్సవాల సందర్భంగా రచింపబడినది. సుధాకర్ ప్రస్తావించిన గోసంగి శ్రీకృష్ణదేవరాయల సృష్టి, ఆముక్తమాల్యద షష్టాశ్వాసంలో ప్రవేశించే పాత్ర. విష్ణువుపై తనకు గల అచంచల భక్తి విశ్వాసాల శక్తి వల్ల పంచమ కులానిదైనా, ఒక బ్రాహ్మణ రాక్షసునికి శాపవిమోచనం కలిగించగల స్థాయిని పొందుతుంది. సరిగ్గా ఈ షష్ఠాశ్వాసాన్ని ఆధారంగా చేసుకుని చరిత్రను తవ్వడం మొదలుపెట్టాడు సుధాకర్, ప్రబంధ యుగ సాహిత్యానికి సంబంధించినంత వరకు పాతాళ ప్రశ్నలు వేస్తున్నారు. కొత్త నూతులు తవ్వలేదు. కానీ 16వ శతాబ్దపు సాహిత్య బావులు పూడిక తీయడానికి సంకల్పించుకున్నారు. ఈ పూడికతీతలో కులభేతాళాలు కొన్ని పట్టవచ్చు. గోసంగి కవితకు ఆధారభూతమనదగిన ఆముక్తమాల్యదను, మరి ఇతర ప్రబంధ సాహిత్యాన్ని దళిత దృక్పథం నుంచి వ్యాఖ్యానించుకొని సరిచేసుకోవాలని కవి సుధాకర్ ఆశిస్తున్నాడు.

రాయల యుగము రతనాల యుగమే కాదు ఆకలికి అలమటించిన వారు, తిరిగి తిరిగి అలసిపోయిన దాసరివారు ఉన్నారు. చముర్లైనతోలు కుబుసంబు ధరించిన అతి బీదవారైన దళితగోసంగి వారు ఉన్నారు. అయినా రాయల యుగాన్ని గురించి చరిత్రలో అగస్టస్ యుగంతో పోల్చదగింది. రాయలు గొప్ప పరిపాలనా దక్షుడు, రాజనీతిజ్ఞుడు అని కీర్తిస్తుంది. కాని సుధాకర్ కృష్ణరాయల యుగము అనగానే

చరిత్రకారులు చెప్పిన విశేషాలే కాకుండా, సంఘం అనాడున్న కొన్ని వాస్తవ విషయాలను కూడా తన దీర్ఘకవితలో ప్రస్తావించాడు. అది స్వర్ణయుగం కాదు. 16వ శతాబ్దం పదహారణాల స్వర్ణయుగం అంటాడు. వివర్ణయుగంలో విధివంచితుడిని అని ప్రకటిస్తున్నాడు.

కీర్తి గడించిన రాయల యుగంలోని దళితుల దుస్థితిని అందరి దృష్టికి తెస్తున్నాడు. ఆ యుగపు చివరి వాడయిన వేమనలోని మూఢాచార ఖండనను ప్రశంసించాడు. అన్నమయ్యలో కనిపించే పంచముడు, బ్రాహ్మణుడు ఒకటేననే తత్వం శ్రీకృష్ణదేవరాయలులో కనిపించక పోవడం ఈకవికి నచ్చలేదు. అందుకే అన్నమయ్య నాకు ప్రాతఃస్మరణీయుడు. నా అంటరానితనంలోని అంటువ్యాధిని గుర్తించాడు అని అన్నమయ్యను కీర్తించాడు.

ఈ మొత్తం గోసంగి దీర్ఘకవితలో సుధాకర్ దళితునికి ఆత్మకు ఇంపైన భోజనం, నివాసయోగ్యమైన ఇల్లు, ఏ చెరువు, బావినీరైనా వాడుకోగల స్వేచ్ఛ, వీటన్నింటిని మించి, సామాజిక గౌరవం, భౌతికదాడులులేని సమాజం, గాయాలులేని చరిత్ర, నిషిద్ధాక్షరాలు లేని వర్ణకోసం, నలువైపుల స్పృశ్యగీతికలు ఉండాలని కవి తన ఆకాంక్షను వ్యక్తం

.....................

9.ఎండ్లూరి సుధాకర్ వర్ణించిన గోసంగి రూపురేఖలు వివరించండి.

జ॥ గోసంగి కవితకు శ్రీకృష్ణదేవరాయలవారి ప్రబంధం 'ఆముక్తమాల్యద' ఆధారభూతం, గోసంగి 'ప్రత్యేక అస్తిత్వం ఉన్న ఒక దళితకులం'. ఈ కులాన్ని మొదట రాయలు గుర్తించాడు. తన ప్రబంధంలో మహాత్మా! అని సంబోధించాడు.

రాయలు వర్ణించిన గోసంగి విష్ణుభక్తుడు. పరమ భాగవతోత్తముడు, అతని చరిత్రను రాయలవారు 'మాణిక్యానికి చుట్టిన మసి పాతగుడ్డవలె' ఉన్నాడని అతనిది నిర్మలబుద్ధి, నిశ్చలచిత్తం అని వర్ణించారు. అతడు ఎక్కడా వర్ణధర్మ అతిక్రమణకు పాల్పడటం లేదు. చాండాలికను మీటుతూ, రాళ్ళు కరిగిపోయేటట్లు గానం చేస్తూ తాండవమాడే వాడని ఆముక్తమాల్యదలో వర్ణించాడు.

దళితచేతన కలిగిన కవి ఎండ్లూరి సుధాకర్, అంబేద్కర్ స్ఫూర్తితో 'గోసంగి' దీర్ఘకవితను రచించాడు. అది రాయలకాలం నాటి దళితదాసరి గోసగా అభివర్ణించారు. 16వ శతాబ్దపు ఆ దళితగోసంగి పాత్రలో లీనమై నాటిరాయల స్వర్ణయుగంలో దళితుని రూపురేఖలు, ప్రవర్తనను తనదైన శైలిలో మన ముందుకు తెస్తున్నాడు.

"పేర్కొనడానికి వీలులేని కులంలో పుట్టినవాణ్ణి

ముట్టుకోవడానికి ఇష్టపడని మురికిజలాన్ని" అని తన స్వాభిమానాన్ని ప్రకటించాడు.

"నేనూ మాణిక్యాన్నే కానీ మసిగుడ్డలో దాచబడ్డాను" అని తన ఆత్మగౌరవాన్ని వ్యక్తం చేశాడు కవి సుధాకర్.

తాను అన్నీ కోల్పోయిన బాధితుణ్ణి అని చెప్తూ, నాకు తోలుచొక్కాలే కానీ, పట్టు వస్త్రాలు లేవనీ చినిగిన కోకలేగానీ చక్కని కోకలు (వస్త్రాలు), నూలు బట్టలు, నీర్కావి పంచలు లేవు. నా మానం కప్పుకోవడానికి బిళ్లగోచీ ఏమీ లేదంటూ తన దైన్యస్థితిని వర్ణించాడు.కృష్ణదేవరాయల వైష్ణవ రాజ్యంలో గోసంగి తెల్లవారుఝాము నుంచి

మధ్యాహ్నం మండుటెండదాకా చాండాలిక మీటుతూ, శ్రీరంగనాథుని గుడి బయటే నించుంటాడు.

గుండెలవిసేలా విష్ణుని సేవలో మంగళకైశికీ రాగానికి ప్రాణం పోసి, గొంతెత్తి సంకీర్తనలు పాడుతుంటాడు. మధ్యమధ్యలో సవర్ణులెదురైతే భయంగా, వినయంగా, విధేయంగా ముడుచుకుని ఒక పక్కకి తొలగిపోతుంటాడు. కడిగిన గర్భాలయ మలిన జలాన్ని శూద్రులు పైనుంచి పోస్తుంటే మోకాళ్లపై అందుకుని తీర్థం సేవించి తలకంటుకుంటాడు. ఎవరైనా దయతలచి పిలిచి చద్దిప్రసాదం పడవేస్తే తలవంచుకుని భక్తితో తంబురాతో అందుకుంటాడు. కన్నీళ్లతో ప్రక్షాళన చేసుకుని కళ్లకద్దుకుని తింటాడు" అని సుధాకర్ తన గోసంగి తరపున వారి దీనస్థితిని రాయలవారితో స్వయంగా విన్నవించుకుంటున్నాడు.

రాయలు గోసంగిది 'జాత్యుచిత చరిత్ర' అంటే సుధాకర్, రాయలవారి స్వర్ణ యుగమును 'అంటరాని కొండ' అని అది రాయలవారి చరిత్రలో మచ్చ అని వర్ణించారు.

..................